# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 20.05.2025 | 24 క్యారెట్లు 85,215.00 | కిలో వెండి 1,07,615.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:199

www.vishalabharati.com




# ఆదివాసీ గిరిజనుల సమగ్రాభివృద్ధికి నల్లమల డిక్లరేషన్

“ అభివృద్ధిలో పాలమూరు ఎంతో వెనకబడిందని.. ఈ ప్రాంత అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని.. మీరు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయని ఉద్ఘాటించారు. నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని, ఎవరో వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారే కానీ అభివృద్ధి చేయలేదని చెప్పారు.

## ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభం

- రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర బీఆర్ఎస్ ది
- గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే
- అచ్చంపేటలో ప్రతి రైతుకూ సోలార్ విద్యుత్
- సోషల్ మీడియాలో కొంతమంది చిల్లర విమర్శలు
- అవేవీ మేము పట్టించుకోం
- ఆనాడు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ధర్నాలు
- ఇప్పుడు త్వరగా నోటిఫికేషన్‌లు ఇవ్వవద్దని అంటున్నారు
- పాలమూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఈ బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం: సీఎం రేవంత్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించారు. రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనుల సమగ్రాభివృద్ధికి రూపొందించిన 10 అంశాలతో నల్లమల డిక్లరేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రులు ఆవిష్కరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు రూ.119 కోట్ల రుణాలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని తాను గర్వంగా చెప్పుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. పోడు రైతులకు బేడీలు



వేసి జైలుకు పంపిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని మండిపడ్డారు. గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అని గుర్తు చేశారు. అచ్చంపేటలో ప్రతి రైతుకూ సోలార్ విద్యుత్ అందించి తీరుతామని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్‌తో ఆదాయం

..మిగతా 2 లో

---

## మీ వ్యాఖ్యలతో దేశం
# సిగ్గుపడుతోంది

- ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు ఆచితూచి మాట్లాడాలి
- న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మొసలి కన్నీరు
- మంత్రి క్షమాపణలను అంగీకరించలేం
- మంత్రి వ్యాఖ్యలపై విచారణకు సిట్ ఏర్పాటు చేయండి
- కున్వర్ విజయ్ షా పై సుప్రీం కోర్టు ఆగ్రహం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షా చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి క్షమాపణలను అంగీకరించలేమని చెప్పింది. ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు ఆచితూచి మాట్లాడాలని బాధ్యతగా ఉండాలని తెలిపింది. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు నటిస్తారని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారుస్తారని చెప్పింది. ఇందులో కున్వర్ విజయ్ షా క్షమాపణ ఎలాంటిదని న్యాయస్థానం ప్రశ్నించింది. క్షమాపణలు ఎక్కడ, ఎలా చెప్పారు? క్షమాపణ చెబుతున్నప్పుడు అందులో కొంత అర్థం ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు వ్యక్తులు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు నటిస్తారు. మరికొన్ని సందర్భాల్లో మొసలి కన్నీరు కారుస్తారు.



ఇందులో మీ క్షమాపణ ఎలాంటిది?. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న

..మిగతా 2 లో

---

# ఆర్భాట డిక్లరేషన్లు తప్పా అమలు చేసే డెడికేషన్ లేదు

- రైతు డిక్లరేషన్ ఆగమైంది..బీసీ డిక్లరేషన్ దిక్కులేదు
- కొత్తగా నల్లమల డిక్లరేషన్
- రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టుకున్న ఆవేశం తప్ప, కంటెంట్ , కాంటెస్ట్ లేదు
- ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచారమని సెటైర్ వేశారు.తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు



అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి

..మిగతా 2 లో

---



# కాల్పుల విరమణ ద్వైపాక్షిక నిర్ణయం

- అమెరికా పాత్ర లేదు
- పాక్ నుంచి అణు దాడి సంకేతాలు లేవు
- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.అలాగే పాక్ నుంచి ఎలాంటి అణు దాడి సంకేతాలు లేవని పేర్కొంది.సోమవారం పార్లమెంటరీ కమిటీ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి సమాధానం ఇచ్చారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని తెలిపారు. సైనిక చర్యలు నిలిపివేయాలన్న నిర్ణయం రెండు దేశాల

..మిగతా 2 లో

---



# పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

- 4వరోజు 1.30 లక్షల మంది పుణ్య స్నానాలు
- ముక్తేశ్వర స్వామిని దర్శించుకన్నా భక్తులు
- కాళేశ్వరంలో భక్తజనంతో కిక్కిరిసిన వీధులు
- మహాదేవపూర్ నుంచి కాళేశ్వరం దాకా భారీట్రాఫిక్
- సుమారు 10 గంటల పాటు స్తంభించిపోయింది

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

సరస్వతీ పుష్కరాల సందర్భంగా కాళేశ్వర క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోతోంది. రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో కాళేశ్వరం క్షేత్రంలో వీధులన్నీ సందడిగా మారాయి. పుష్కరాల్లో మొదటి రెండు రోజులు జనం పెద్దగా కనిపించకపోయినా శని, ఆదివారాల్లోనే దాదాపు రెండున్నర లక్షల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి పుష్కర స్నానాలు ఆచరించారు. ఆదివారం ఒక్కరోజే దాదాపు 1.30 లక్షల మందికి పైగా భక్తులు సరస్వతి పుష్కరాల్లో పుణ్యస్నానాలు చేశారు. ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పుణ్యస్నాలు ఆచరించిన ప్రముఖుల్లో పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి, హైకోర్టు న్యాయమూర్తి సుధా, ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు. భక్తుల రద్దీ పెరగడంతో మహాదేవపూర్ నుంచి కాళేశ్వరం దాకా ట్రాఫిక్

..మిగతా 2 లో

---



# మళ్ళీ కరోనా కేసులు

- వారం రోజుల్లో 164 కొత్త కేసులు .. కేరళ, మహారాష్ట్రలో అత్యధికం
- పరిస్థితి అదుపులోనే ఉంది .. కేంద్ర ప్రభుత్వ అధికారులు

2 లో

---

# గుల్జార్‌హౌస్ అగ్ని ప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వండి

- ఆదేశించిన హెచ్ఆర్సీ కమిషన్
- జూన్ 30వ తేదీ లోగా రిపోర్ట్ సమర్పించాలి
- ఘటనను సుమోటోగా స్వీకరించిన హెచ్ఆర్సీ

2 లో

---

# రాష్ట్రంలో భారీవర్షాలు

- ఆయాజిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ
- చురుగ్గా నైరుతి రుతుపవనాలు కదలికలు
- ముందుగానే కేరళ తీరాన్ని తాకనున్న రుతుపవనాలు
- 24నే కేరళ తీరంలోకి ప్రవేశించే అవకాశం
- జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి ధర్మరాజు

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు పడుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మరో నాలుగు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని తెలిపింది.ఆయాజిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. వర్షాలతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంకన్నా



3 నుంచి 5 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశమున్నట్లు వివరించారు.నైరుతి రుతుపవనాలు

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
20.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## పరిగి వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొన్న టూరిస్ట్ బస్సు.. నలుగురి దుర్మరణం

వికారాబాద్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం చెన్వెళ్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఒక టూరిస్ట్ బస్సులో పరిగిలో జరిగిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. విందు ముగించుకుని తిరిగి తమ గ్రామానికి పయనమయ్యారు. ఈ క్రమంలో, వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ సమీపంలో బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై అప్పటికే నిలిపి ఉంచిన ఒక లారీని వీరు ప్రయాణిస్తున్న టూరిస్ట్ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బస్సులో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు అక్కడికక్కడే చెందగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. ప్రమాదంలో 20 మందికిపైగా గాయపడగా వారిని హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన వారు విందు నుంచి తిరిగి వస్తుండగా జరిగిన ఈ దుర్ఘటనతో చెన్వెళ్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మీ వ్యాఖ్యలతో దేశం సిగ్గుపడుతోంది

తరువాయి భాగం

అభ్యంతరం ఏమిటీ?" అని ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది.
మీరు ఒక ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా ఉండాలి. ప్రతి పదాన్ని ఆచితూచి మట్లాడాలి. మీరు చేసిన వ్యాఖ్యల కారణంగా దేశం మొత్తం సిగ్గుపడింది. మేము మీ వీడియోలను చూశాం. మీరు చాలా అసభ్యకరమైన భాషను ఉపయోగించారు. మొత్తం దేశం మన సైన్యం పట్ల గర్వంగా ఉంది." అని తీవ్ర స్థాయిలో స్పందించింది. మంత్రి వ్యాఖ్యలపై విచారణకు మధ్యప్రదేశ్కు చెందని ఐపీఎస్లతో మంగళవారం ఉదయం 10గంటల లోపు సిట్ ఏర్పాటు చేయాలని ఆ రాష్ట్ర డీజీపీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముగ్గురు సీనియర్ ఐపీఎస్లతో దీన్ని ఏర్పాటు చేయాలని అందులో ఒక మహిళ ఉండాలని పేర్కొంది. ఈ నెల 28 లోగా నివేదిక అందజేయాలని సిట్‌ను ఆదేశించింది. ఆపరేషన్ సిందూర్కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖరేషీని ఉద్దేశిస్తూ ఆమెను ఉగ్రవాదుల సోదరి అని విజయ్ షా వ్యాఖ్యానించారు. దీనిపై తీవ్ర దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ మంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా తాజాగా విచారణ సందర్భంగా ఆక్షేపించింది. ప్రస్తుతానికి అరెస్టు నుంచి మినహాయింపు కల్పించిన కోర్టు విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది.

# ఆర్భాట డిక్లరేషన్లు తప్పా అమలు చేసే డెడికేషన్ లేదు

తరువాయి భాగం



పెట్టుకున్న ఆవేశం తప్ప, కంటెంట్ లేదు, కాంటెస్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవాటైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారని డబ్బా కొట్టుకున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటున్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టుకుంటున్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటున్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటుతున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఇంకా పించన్లు పెంచతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నరని తెలిపారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

# కాల్పుల విరమణ ద్వైపాక్షిక నిర్ణయం

తరువాయి భాగం



ద్వైపాక్షిక స్థాయిలో తీసుకున్నట్లు చెప్పారు. కాగా, భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణకు తాను సహకరించినట్లు అమెరికా అధ్యక్షుడు సుమారు ఏడుసార్లు అన్నారు. దీనిపై భారత్ ఎందుకు మౌనంగా ఉన్నదని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు. అయితే విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈ వాదనను ఖండించారు. 'కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ఎలాంటి పాత్ర పోషించలేదు. మూడవ పక్షం ప్రమేయం లేని ద్వైపాక్షిక నిర్ణయం' అని ఆయన అన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణ సాంప్రదాయ యుద్ధ పరిధిలోనే ఉన్నదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి తెలిపారు. పాకిస్థాన్ నుంచి ఎలాంటి అణు దాడి సంకేతాలు లేవని చెప్పారు. మే 10న రెండు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)లు అన్ని సైనిక చర్యలను నిలిపివేయడంపై ఒక అవగాహనకు వచ్చారని పలువురి సభ్యుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. కాగా, చైనా సైనిక ఆయుధాలు, హార్డ్‌వేర్‌ను పాకిస్థాన్ వినియోగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే 'వారు (పాక్) ఏమి ఉపయోగించినా పర్వాలేదు. వారి వైమానిక స్థావరాలను మనం తీవ్రంగా ఢీకొట్టామన్నదే ముఖ్యం' అని విక్రమ్ మిస్రి తెలిపారు. కోల్పోయిన భారతీయ యుద్ధ విమానాల సంఖ్య గురించి కొందరు సభ్యులు ప్రశ్నించారు. అయితే జాతీయ భద్రతా సమస్యగా పేర్కొంటూ సమాధానం చెప్పేందుకు మిస్రి నిరాకరించారు. మరోవైపు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాటలను తప్పుగా అర్థం చేసుకోవద్దని పార్లమెంట్ కమిటీ సభ్యులను విక్రమ్ మిస్రి కోరారు. ఆపరేషన్ సిందూర్ మొదటి దశ తర్వాత పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద లక్ష్యాలను మాత్రమే ధ్వంసం చేసినట్లు పాకిస్థాన్‌కు జైశంకర్ తెలియజేశారని ఆయన స్పష్టం చేశారు.

# సమగ్రాభివృద్ధికి నల్లమల డిక్లరేషన్

తరువాయి భాగం



వచ్చేలా చేస్తామని తెలిపారు. తెలంగాణలో కోటి 35 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పండిన సన్నబియ్యం ప్రతి పేదవాడికీ అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. 50 లక్షల పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టామని, మహిళా సంఘాలను పెట్రోల్ బంక్‌లకు యజమానులను చేశామని అన్నారు. హైటెక్ సిటీలో తమ ఉత్పత్తులు అమ్ముకునేలా 3 ఎకరాలు కేటాయించామని పేర్కొన్నారు. మహిళలే ఆర్టీసీ బస్‌లు అద్దెకు తిప్పుకునేలా చేశామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.

**దేశంలో తెలంగాణ నంబర్ వన్..**

'అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎంత బాధ్యత ఉందో.. ఈ ప్రాంత బిడ్డగా నాకూ అంతే ఉంది. ఆనాడు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ధర్నాలు చేశారు. ఇప్పుడు త్వరగా నోటిఫికేషన్‌లు ఇవ్వవద్దని నిరుద్యోగులు కోరుతున్నారు. నిత్యావసర సరకుల ధరలు పెరగకుండా నియంత్రించడంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్. శాంతి భద్రతల విషయంలో దేశంలో మన రాష్ట్రం నంబర్ వన్. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో దేశంలో నంబర్ వన్. పాలమూరు బిడ్డలకు పరిపాలన చేతకాదని అన్న వారికి.. మనం నంబర్ వన్‌లో ఉండి గట్టి సమాధానం చెప్పాం. ఇదే సరిపోదు.. ఇంకా అభివృద్ధి పనులు చేయాలి. 54 ఏళ్ల క్రితం పాకిస్థాన్‌తో యుద్ధం చేసి.. ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఘనత ఇందిరమ్మది. ఇప్పటికీ ప్రతీ ఇంటిలో ఇందిరమ్మ అంటే అభిమానం. ఇందిరమ్మ పేరుతోనే ఈ పథకం తెచ్చాం. నల్లమల డిక్లరేషన్‌లో భాగంగా తండాలు, గూడాల్లో ఆరు లక్షల ఎకరాల్లో సోలార్ విద్యుత్ ద్వారా పంటలు పండించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతాం. మాకు మీ అండ ఉంది. సోషల్ మీడియాలో కొంతమంది చేస్తున్న విమర్శలు మాకు లెక్క కాదు. వారిని నేను పట్టించుకోను' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**నీటి వసతిని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం**

ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కింద అర్హులైన గిరిజన రైతులను ఎంపిక చేసి వారికి వందశాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు అందజేసి నీటి వసతిని కల్పిస్తారు. అటవీ హక్కుల చట్టం 2006 కింద 6.69 లక్షల ఎకరాలపై 2,30,735 లక్షల మంది ఎస్టీ రైతులకు పోడు పట్టాలు మంజూరయ్యాయి. అందులో ఇప్పటివరకు, 23,886 ఎస్టీ రైతులకు చెందిన 69,039 ఎకరాల భూమికి వివిద పథకాల కింద రూ.141.57 కోట్ల వ్యయంతో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించారు. మిగిలిన 2.10 లక్షల మంది రైతుల ఆధీనంలోని 6లక్షల ఎకరాల భూములకు విద్యుత్ సౌకర్యం లేదు. వీటికి పూర్తిస్థాయి రాయితీతో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసి నీటి వసతిని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



# పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

తరువాయి భాగం

సుమారు 10 గంటల పాటు స్తంభించిపోయింది. దాదాపు 16 కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోవడంతో పుష్కరాలకు వచ్చిన భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు. అన్నారం క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు నడిరోడ్డుపై పంచర్ కావడంతో ట్రాఫిక్ సమస్యలు మొదలైనట్లు భక్తులు చెప్పారు. ట్రాఫిక్‌ను సరి చేసేందుకు అధికారులు నానా తంటాలు పడాల్సి వచ్చింది. వేలాదిమంది సరస్వతి ఘాట్ల వరకు మండుటెండలో కాలినడకన వెళ్లి పుణ్య స్థానాలు ఆచరించారు. ఆదివారం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిసినా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుండా ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తులకు తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చలివేంద్రాలు ఏర్పాటుచేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అలాగే భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను కూడా పంపిణీ చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా పుష్కరాలకు సంబంధించి విస్తృత ప్రచారం జరుగుతుండడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా కాళేశ్వరంలోనే విడిది చేసి వసతులు, ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు చేపడుతున్నారు. సరస్వతీ పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు కాళేశ్వర క్షేత్రం మొత్తాన్ని ఏరియల్ వ్యూ ద్వారా వీక్షించడం కోసం అధికారులు హెలీకాప్టర్ జాయ్ రైడ్‌ను యాత్రాదాం.ఓఆర్‌జి ద్వారా అందుబాటులోకి తెచ్చారు. హెలీకాప్టర్ ద్వారా పుష్కరాలను వీక్షించడం కోసం ఒక్కో వ్యక్తికి రూ.4,500లను రుసుముగా నిర్ణయించారు.

# గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వండి

- ఆదేశించిన హెచ్‌ఆర్సీ కమిషన్
- జూన్ 30వ తేదీ లోగా రిపోర్ట్ సమర్పించాలి
- ఘటనను సుమోటోగా స్వీకరించిన హెచ్‌ఆర్సీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్లోని పాతబస్తీ గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ స్పందించింది. ఘటనను సుమోటోగా స్వీకరించిన హెచ్‌ఆర్సీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కేసును విచారణ చేయడానికి తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించారు. భవన భద్రత, విద్యుత్ నిర్వహణపై ప్రముఖ వార్తా పత్రికలు, మీడియాలో కథనాలు రావడంతో కమిషన్ స్పందించింది. అగ్ని ప్రమాద ఘటనలో 17 మంది (8 మంది చిన్నారులు, ఐదుగురు మహిళలు, నలుగురు పురుషులు) మృతి చెందడంపై జూన్ 30వ తేదీ లోగా రిపోర్ట్ సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తోపాటు అగ్నిమాపక డెరెక్టర్ జనరల్, టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లు, హైదరాబాద్ పోలీసు కమిషనర్లకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. చార్మినార్ పరిధిలో ఆదివారం (మే 18న) గుల్జార్‌హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మరణించిన సంగతి తెలిసిందే. మృతుల్లో ఎనిమిది మంది చిన్న పిల్లలున్నారు. ఆదివారం ఉదయం భవనం మొదటి అంతస్తులో షార్ట్‌సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకున్న కొందరిని ఫైర్ సిబ్బంది రక్షించి ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆస్పత్రులకు తరలించి ట్రీట్మెంట్ అందించారు.



# రాష్ట్రంలో భారీవర్షాలు

తరువాయి భాగం

చురుకుగా కదులుతున్నట్లుగా వివరించారు. జూన్ తొలివారంలోనే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని వెల్లడించారు. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతం వరకు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక రాష్ట్రం వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావం కారణంగా రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ విభాగం వెల్లడించింది.
మరోవైపు అంచనా వేసిన సమయం కంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లుగా ఐఎండీ (భారత వాతావరణశాఖ) వెల్లడించింది. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు విస్తరించి ఉన్నాయి. తొలుత మే నెల 27వ తేదీన కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ విభాగం అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మళ్ళీ కరోనా కేసులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ అధికార గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 257 కేసులు నమోదయ్యాయి. మే 12 నుంచి వారం రోజుల్లో 164 కొత్త కేసులు రికార్డ్ అయ్యాయి. అయితే దేశంలో కోవిడ్19 పరిస్థితి అదుపులోనే ఉందని కేంద్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. హాంకాంగ్, సింగపూర్‌లో కరోనా కేసులు పెరుగడం భారత్‌పై ప్రభావం చూపుతున్నదని చెప్పారు.
కాగా, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కరోనా కేసులు వెలుగుచూశాయి. గత వారం కేరళలో 69 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 44, తమిళనాడులో 34 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో కరోనాతో ఇద్దరు మరణించినట్లు తెలుస్తున్నది. అయితే అవి కరోనా మరణాలు కాదని డాక్టర్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. అయితే ఇతర అనారోగ్య కారణాలతో వారు మరణించినట్లు వివరించారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 56 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
20.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదంపై హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు


హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ గుల్జార్ హౌస్ సమీపంలో ఒక పురాతన భవనంలో నిన్న సంభవించిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో 17 మంది అగ్నికి ఆహుతైన నేపథ్యంలో, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యతను గుర్తుచేస్తూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రమాదం ఒక గుణపాఠం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ దురదృష్టకర సంఘటనపై ఆయన మాట్లాడుతూ, "పాతబస్తీ గుల్జార్ హౌస్ దగ్గర్లోని భవనంలో జరిగిన అగ్నిప్రమాదం మనందరికీ ఒక గుణపాఠం వంటిది. ఈ ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం" అని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పురాతన కట్టడాలలో అగ్నిమాపక భద్రతా నియమాలను ఏమాత్రం పట్టించుకోకపోవడం, వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంలో విఫలం కావడం వల్లే ఇంతటి ఘోర ప్రమాదం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి నిర్లక్ష్యం వల్లనే అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణ, పాత భవనాల్లో భద్రతా ప్రమాణాల పెంపునకు సంబంధించి త్వరలోనే ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేస్తుందని ఆయన వెల్లడించారు. పాత భవనాలకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు, వాటిని కచ్చితంగా అమలుపరిచేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు.



## మా నాయకుడు, సేవకుడు పెద్దిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు

**దేవరుప్పల, విశాలభారతి:**

శనివారం రోజు పాలకుర్తి క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయా మండలాల నాయకులు,యూత్ నాయకులు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పై చేసిన ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్, దేవరుప్పుల మండల మాజీ మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్,దేవరుప్పుల మండల సీనియర్ నాయకుడు తోటకూరి రమేశ్ హెద్దేవ చేశారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ నిన్న మొన్న పార్టీలోకి వచ్చిన వారు కూడా మా పెద్దిని విమర్శించడం విడ్డూరంగా ఉందని,మీరు మీ పదవుల కోసం పబ్బం గడుపుకుని మా నాయకుడిపై అబాండాలు వేస్తే సహించేది లేదని,అసలు మీ స్థాయి ఏందో స్థానం ఏందో తెలుసుకొని మాట్లాడాలని,ఇప్పుడు కూడా దేవరుప్పుల మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కు అండగా ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న నాయకుడు మా పెద్ది అని,దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన ప్రజా నాయకుడు,ప్రజా సేవకుడు ఎవరంటే అది మాపెద్ది మాత్రమేనని,చిల్లర రాజకీయాలు చేసేది ఎవరో తెలుసని,అధికారంలో ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పోరాడి వ్యక్తి పెద్ది అని,పార్టీకి ద్రోహం చేసే నాయకుడు కాదని,అన్నా అంటే ముందుండే వ్యక్తి అని,కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకునే మా పెద్దిని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు.



తెలంగాణ ప్రభుత్వము
కలెక్టరేట్ కార్యాలయము :: నారాయణపేట
క్రమ సంఖ్య: 22 తేది: 19/05/2025
ప్రజావాణి - రశీదు
అర్జి చేసుకున్న దరఖాస్తుదారు పేరు శ్రీ/శ్రీమతి
తండ్రి/భర్త గ్రామం
మండలం విషయం
సంబందిత అధికారి
దరఖాస్తు తీసుకున్న వారి సంతకం.

## రోడ్డు విస్తరణ, మురుగు కాలువల నిర్మాణంలో అన్యాయం

- బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్

**మద్దూర్, విశాలభారతి:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేనివట్ల గ్రామంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ మరియు మురుగు కాలువల నిర్మాణ పనులలో తీవ్ర అసమానతలు చోటు చేసుకున్నాయని గ్రామస్థాయి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉన్నప్పటికీ,రాజకీయ ప్రభావంతో కొంతమంది ప్రభావవంతుల ఇళ్లను వదిలివేసి,సామాన్యులు మరియు బలహీన వర్గాల ఇళ్లను మాత్రమే కూల్చడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ప్రణాళిక ప్రకారం అన్ని వైపులా సమానంగా విస్తరణ జరగాల్సి ఉండగా,ఓ వైపు మాత్రమే పని జరగడం అన్యాయంగా భావించబడుతోంది.అదనంగా మురుగు కాలువలను కూడా ప్రాథమిక రహదారికి బదులుగా,కొన్ని వ్యక్తుల ప్రయోజనాల కోసం తక్కువ విస్తీర్ణంలో నిర్మించడం మండల ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది.ఈ నేపథ్యంలో,గ్రామానికి చెందిన K.శంకర్, ఈ శివకుమార్,G నర్సింలు,జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించి,ప్రాజెక్ట్ పనులు పూర్తిగా ప్రణాళిక ప్రకారమే,పారదర్శకంగా,సమానత్వంతో కొనసాగించాలని కోరారు.రాజకీయ ప్రభావం లేకుండా ప్రజా ప్రయోజనాలను ప్రాముఖ్యంగా తీసుకోవాలని,ఇప్పటికే ఇళ్లను కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామస్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ,సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ సమాచారం ప్రెస్‌కు అందించబడింది.

## సిపిఐ మండల కార్యదర్శిగా శనగరపు రాజకుమార్

- సహాయ కార్యదర్శిగా గడ్డం రాజనర్సు మర్రివిజయ్

**విశాలభారతి, ఎల్కతుర్తి:**




సిపిఐ మండల కార్యదర్శిగా శనగరపు రాజకుమార్ ఎన్నికైనట్లు పార్టీ నేతలు తెలిపారు. శనిగరపు రాజ్ కుమార్.. బాల సంఘం నుండి అనేక సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్త ఉన్నారు. పార్టీ నిర్ణయాలు తూచా తప్పకుండా అమలు చేస్తూ రాజ్ కుమార్ ఎదిగారని అన్నారు.దీంతో స్థానిక మండల నాయకత్వం హర్షం వ్యక్తం చేశారు. మహాసభలో పలు అంశాలపై చర్చ జరిపి నిర్ణయాలు తీసుకోని తీర్మానాలు.. ప్రవేశ పెట్టారు. అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి ఆయకట్టు చివరి గ్రామాలకు రైతులకు నీరు అందించాలి, అరులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్స్.. ఆసరా పించన్లు..కేటాయించి పేదవారిని ఆదుకోవాలి ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదవారికిఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- కలెక్టర్ కు సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి వినతి

**మణుగూరు, విశాలభారతి:**



పినపాక నియోజక వర్గం పరిధిలో ఇటీవలి కురిసిన అకాల వర్షాల వలన తడిచిన ధాన్యాన్ని తరుగుదల లేకుండా రైతుల నుండి వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మేరకు ఆయన కలెక్టరెట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్జి తేష్ వి పాటిల్ ను కలసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, ఐ కేపి, సహకార సంఘాల ద్వారా ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి సత్వరమే కొను గోలు చేయాలని కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, కొనుగోలును వేగంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కోసం రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మరో వైపు మిల్లర్లు తరుగు పేరుతో క్వింటాల్‌కు రెండు నుంచి 4కిలోల వరకు తగ్గిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. తను చేసిన విజ్ఞప్తి కి స్పందించిన కలెక్టర్ ధాన్యం కొనుగోలను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు న్యాయం చేస్తామని, అలాగే అన్ని కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని,48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంట వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించాని ఆయన చెప్పారు. గతంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని ప్రారంభించకపోవడంతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతుందని విమర్శించారు.



## నిరుపేద రోగులకు అన్నదానం

- అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

**హైదరాబాద్, విశాలభారతి:**

అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 700 మంది పేద రోగుల సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి . పర్వతాలు, ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, హైదరాబాద్ జిల్లా సభ్యుడు ముకీమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు, టీఎన్జీవో క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి. శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, హైదరాబాద్ జిల్లా ఏపీఆర్ఓ మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తఫా షరీఫ్, మహ్మద్ హబీబ్ చావుష్, మహ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు. కీర్తిశేషులైన తల్లిదండ్రుల పేరు మీద వివిధ ఈ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా వ్యక్తం చేస్తూ తన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ముజీబ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మేడిపల్లి గుడిసెలు వేసిన ప్రజలు ప్రభుత్వ స్థలమంటూ కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు

- గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పట్టాలి ఇచ్చిందని బాధితుల ఆవేదన

**మేడిపల్లి,విశాలభారతి:**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వే నెంబర్ 103లో స్థానికులు కొందరు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు 60 గజాలు చొప్పున ఇండ్ల పట్టాలు ఇచ్చిందని తమ పట్టాల ప్రకారం గుడిసెలు వేయగా ప్రభుత్వ స్థలమని రెవెన్యూ అధికారులు తొలగిస్తున్నారని, గతంలో జిల్లా కలెక్టర్ ఈ స్థలం పేదలకు కేటాయించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ దానిక ఎమ్మార్వో కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ నిరుపేదలతో అన్యాయం చేస్తుందని, ఇదే సర్వే నెంబర్లు కొందరికి ఇంటి పర్మిషన్లు ఇవ్వడం మరికొందరికి అన్యాయం చేయడం ఏంటని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అంటున్నారు

## పసుమముల బస్తీ దవాఖానలో ఆకస్మిక తనిఖీలు

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు వైద్యం అందించాలని దృక్పథంతో ప్రవేశపెట్టిన బస్తీ దావఖానలో డాక్టర్ సమయపాలన పాటించడం లేదని సమాచారం అందడంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా అర్బన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ బస్తీ దావఖానాలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బస్తీ దవఖానాల్లో వైద్యులు అందుబాటులో ఉండడం లేదన్న విమర్శలు ఎదురవుతున్నాయని సిబ్బంది తోనే దవఖానను నడిపిస్తూ పరీక్షలు చేయాల్సిన వచ్చిన సమయంలోనే వస్తున్నారని మరి విధులకు డుమ్మా కొడుతున్నారంటూ స్థానిక ప్రజలు ఫిర్యాదు చేసినట్లు ఆయన అన్నారు. డాక్టర్ రమేష్ తన వ్యక్తిగత పనుల కోసం తాను లీవ్ ఉన్న సమయంలో అందుబాటులో లేరని నెపంతో తమకు ఫిర్యాదు చేయడం సరికాదు అని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ అధికారి డాక్టర్ వినోద్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్హెచ్ఎం అక్రమ్ జిల్లా అకౌంట్స్ ఆఫీసర్ నాగరాజు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఉస్మాన్ అలీ ఖాన్ లు పాల్గొన్నారు .



## బహిరంగ ప్రదేశాల్లో ట్రాన్స్ జెండర్స్ అసభ్య ప్రవర్తన

- అదుపులోకి తీసుకున్న హయత్ నగర్ పోలీసులు

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**

హయత్ నగర్ లోని అనన్య రిసార్ట్ ముందు రోడ్డు మీద సామాన్య ప్రజలను ఇబ్బంది కలిగిస్తున్న ట్రాన్స్ జెండర్స్ ను అదుపులోకి తీసుకున్నట్లు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ హయత్ నగర్ అనన్య రిసార్ట్ నందు రోడ్డుపై వస్తున్న సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్న ట్రాన్స్ జెండర్స్ ను ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో చేరుకు ఆశ, వాండ్కోతూ మౌనిక అను ఇద్దరూ ట్రాన్స్ జెండర్స్ అసభ్యకరంగా బహిరంగ ప్రదేశాల్లో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని సమాచారం అందిన వెంటనే అదుపులోకి తీసుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ తరలించారు. సోమవారం హయత్ న గర్ ఎమ్మార్వో ఎదుట హాజరు పరచగా ఎమ్మార్వో వారిని బైండ్ ఓవర్ చేసి 50,000 రూపాయలు పర్సనల్ పూచికత్తు పై విడిచి పెట్టారు. ఒక సంవత్సరంలో మరల ఇలాంటి తప్పులు చేస్తే వారికి 50 వేల రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు

## ట్రస్మా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- 25% ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే అశోక్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వా అనుమతి పొందిన ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ మేనేజ్మెంట్స్ (ట్రస్మా) ప్రైవేటు స్కూల్స్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయము అన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే అశోక్ రెడ్డి అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రైవేటు స్కూల్స్ లో అమలు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 25% ఫ్రీ ఎడ్యుకేషన్ అమలు చేయము అన్న నిర్ణయాన్ని వెంటనే ట్రస్మా వెనక్కి తీసుకోవాలి. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేటు స్కూల్స్లో విద్యా హక్కు చట్టం అమలు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని తెలియజేసారు. ప్రభుత్వము బకాయిలు ఇవ్వడం లేదని ఈ నిర్ణయాన్ని తీసుకోవడం సరైనది కాదని అన్నారు. ప్రైవేటు స్కూల్స్లో ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్స్లో ఫీజులు ఉన్నాయి. ఫీజుల రూపంలో కాకుండా బుక్స్ యూనిఫామ్స్ పేరుతోటి కూడా పెద్ద ఎత్తున దందా చేస్తూ ఉన్నారు. ప్రభుత్వం ఫీజులు నిర్ణయించక ముందే వాళ్ళ ఇష్టానుసారంగా 10% నుండి 30% వరకు ఫీజులు పెంచుతున్నారు. కాబట్టి ప్రభుత్వం విద్యా హక్కు చట్టము ప్రైవేటు స్కూల్స్లో అమలయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
20.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## సబ్సిడీపై జీలుగు విత్తనాల పంపిణీ

బాల్కొండ,విశాలభారతి:
భీమ్‌గల్ మండలం ముచ్కూర్ సొసైటీ దగ్గర సొసైటీ అధ్యక్షుడు బంగ్లా దేవేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇస్తున్న 50% సబ్సిడీ జీలుగు (పచ్చి రొట్ట)విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగ సొసైటీ అధ్యక్షుడు బంగ్లా దేవేందర్ మాట్లాడుతూ...రైతులు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయడం కోసం 50% సబ్సిడీపై జీలుగు విత్తనాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీలుగు 30 కిలోల బస్తా పూర్తి ధర రూ.4,275 ఉండగా 50% సబ్సిడీపై రూ. 2,137 చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు బూరెడ్డి గంగారెడ్డి,ఏఈఓ అరవింద్,కాంగ్రెస్ నాయకులు కొరడి రాజు,బురెడ్డి సంతోషం,కొరడి లింబాద్రి,సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## కిరాణ,జనరల్ స్టోర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కాంశెట్టి వెంకటేశం

చౌటుప్పల్, విశాలభారతి:
పట్టణ కేంద్రాల్లోని కిరాణ, జనరల్ స్టోర్స్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం చౌటుప్పల్ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కామిశెట్టి వెంకటేశం గుప్తా ఉపాధ్యక్షులుగా కైరం కొండ వెంకట నరసయ్య మరియు ఊర కృష్ణమూర్తి గుప్తా ప్రధాన కార్యదర్శిగా లింగాల స్వామి గౌడ్ కోశాధికారిగా తడకమళ్ళ శ్రీనివాస్ గుప్తా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుప్తా సురేందర్ రెడ్డి విరోజి సహాయ కార్యదర్శిలుగా చల్ల మహేందర్రెడ్డి సముద్రాల శ్రీనివాస్ గుప్తా సంయుక్త కార్యదర్శిగా గోరంటి నరసింహారాజు కార్యవర్గ సభ్యునిగా ఉప్పల కృష్ణ గుప్తా ఎర్ర వెంకటేశ్వరావు గట్టు సాయికిరణ్ గుప్తా గూడుగుంట్ల వెంకటేశం మంచి కంటి శంకర్ గుప్త గౌరవ అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం కిరాణా అండ్ జనరల్ అసోసియేషన్ భవనములో ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీ రాములు నూతన పాలకమండలిచే ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ సలహాదారులుగా వీసం చంద్రారెడ్డి,కాంసెట్టి చంద్రశేఖర్ గుప్తా,గోశిక సత్యనారాయణ,గట్టు ప్రభాకర్ గుప్తా ఎన్నిక కావడం జరిగినది.
ఈ కార్యక్రమానికి చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య హాజరై ఉపన్యసించారు. వాణిజ్యం ఒక యోగం లాగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపాలిటీ తాజా మాజీ చైర్మన్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,పెద్దింటి బుచ్చిరెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, బోయ దేవేందర్,కడారి కల్పన, సుర్వి నరసింహగౌడ్, ఉడుగు మల్లేష్,మంచి కంటి భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఫాసిజం అంతమొందించడమే సుందరయ్యకు నిజమైన నివాళి

- సుందరయ్య జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

మణుగూరు, విశాలభారతి:
దేశంలో వేలునుకు పోతున్న ఫాసిజం ని అంత మన్నించడమే పుచ్చలపల్లి సుందరయ్య కు నిజమైన నివాళి అని అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం దేశంలో అన్ని వర్గాల వారికి ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. సోమవారం స్థానిక శ్రామిక భవనం లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, పూలమాల వేసి జోహార్లు



అర్పించారు. అనంతరం అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ సుందరయ్య జీవిత చరిత్ర నేటి యువతరానికి సబ్బండ వర్గాలకు ఆదర్శ అన్నారు. సుందరయ్య జీవితం ఒక కమ్యూనిస్టులకే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని , సమాజంలోని కుల వ్యవస్థ అంటరానితనం చూసి చలించిపోయారన్నారు. అసమానతలు లేని అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారని ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైందని తెలిపారు. నేడు నిజం అరుదైన విషయంగా మారిపోయింది అబద్ధం అభివృద్ధి ముసుగేసుకుని ఆధునికతగా చలామనవుతుందన్నారు. నేడు ప్రపంచీకరణ పేరుతో జరిగే ఆర్థిక వలస వాదం దేశాన్ని కబళిస్తున్న వేళ సుందరయ్య లాంటి నేతలు అవసరం అన్నారు. బహుళ జాతి కంపెనీలు రైతుల భూములను ఆక్రమించినప్పుడు విదేశీ పెట్టుబడును కార్మిక శక్తిని చరబడుతున్నప్పుడు ఆర్థిక శాసనాల పేరిట మానవ హక్కులు తుడచి పెడుతున్నప్పుడు సుందరయ్య జీవితం ఎనలేని బలం ఇస్తుంధని, ఎదురు తిరిగే తెగవనిస్తుందన్నారు ప్రపంచీకరణలో నలిగిపోతున్న స్థానిక జీవన విధానాలకు మతోన్మాదంలో మగ్గిపోతున్న సామాజిక చైతన్యానికి సుందరయ్య దారి చూపాడని అన్నారు ఓ ప్రత్యామ్నాయ విప్లవ శాస్త్రంగా స్ఫూర్తినిస్తాడన్నారు. సత్యం కోసం జీవితాన్ని ధారపోసిన విశ్వ మానవ పతాకం అవుతాడని తెలియజేశారు.ఈ కార్యక్రమాలు సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, కొంద్రు గౌరీ కుంజా రాజు, ఖతిజ బేగం, సున్నం మల్లేష్, కోటయ్య, ఎస్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, విశాలభారతి:
జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 పై వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులు ,డయాగ్నొస్టిక్,స్కానింగ్,ల్యాబ్ ల ఏర్పాటు కోసం వచ్చిన 21 అనుమతుల దరఖాస్తుల పై జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతమ్ తో కలిసి వైద్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్,స్టాంపింగ్, ఫైర్ సేఫ్టీ,బయో మెడికల్ , నోటరీ,బిల్డింగ్ కండిషన్ అన్ని సక్రమంగా ఉన్నాయా?లేదా అని నోడల్ అధికారిని డాక్టర్ శైలజను ఆమె అడిగి తెలుసుకున్నారు.శాఖాపరమైన అన్ని నిబంధనలను పాటించి అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,ఐ ఎం ఓ అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున్,డీపీవో భిక్షపతి,అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## మణుగూరు నూతన తాహసీల్దార్‌గా అద్దంకి నరేష్

మణుగూరు, విశాలభారతి:



మణుగూరుకు నూతన తాసిల్దారుగా ఆదివారం జరిగిన జిల్లా రెవిన్యూ అంతర్ బదిలీలలో నియమితులయ్యారు గత కొంతకాలంగా మణుగూరులో అసైన్డ్ భూముల భూ దందాలో ప్రభుత్వ భూములు అక్రమాలకు గురికావడం పోలీస్ కేసులు నమోదు కావడంతో జిల్లా కలెక్టర్ సీరియస్ గా పై విషయాలపై దృష్టి సారించిడంతో ఒకే మాసంలో తాసిల్దార్ బదిలీ కాగా మరొక నూతన తాసిల్దార్ రావడం ఆయన కూడా నెలరోజులు తిరగకముందే రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ల బదిలీలలో బదిలీ కావడం జరిగింది. తిరిగి ఆదివారం జిల్లా తాసిల్దార్ ల అంతర్ బదిలీలలో అద్దంకి నరేష్ ను మణుగూరుకు బదిలీ చేయడం జరిగింది.
మణుగూరు ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వ అవసరాలకు వినియోగించే దిశగా ప్రభుత్వ భూ అక్రమాల దారులపై కఠిన చర్యలకు సైతం వెనుకాడకుండా ప్రభుత్వ1 అవసరాలకు ఉపయోగపడే విధంగా నిక్కచ్చిగా ముక్కుసూటిగా వ్యవహరించే తాసిల్దార్ ను నియమించడంతో రానున్న రోజుల్లో భూదందా పైరవీకారులకు అడ్డుకట్ట వేసే విధంగా జిల్లా రెవెన్యూ పాలన యంత్రాంగం మణుగూరు పై దృష్టి పెట్టడంతో అసైన్డ్ భూముల అక్రమణదారుల గుండెల్లో రైలు పరిగెత్తుతున్నాయి ఎప్పుడు ఏమవుతుందో అని రాజకీయ నాయకుల పంచన చేరుతున్నట్లు ప్రచారం.



## పిఎసిఎస్,పిపిసి,ఏఎంసి సెంటర్లును సందర్శించిన జిల్లా కలెక్టర్

చౌటుప్పల, విశాలభారతి:
మండల కేంద్రంలోని పిఎసిఎస్, పిపిసి మరియు ఏఎంసి సెంటర్లను సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి.హనుమంతరావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తెలిపారు. తదనంతరం చౌటుప్పల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి కొనుగోలు కేంద్రాలలో ఉన్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు. ముఖ్యంగా రవాణా సమస్య ఎక్కువగా ఉన్నదని రైస్ మిల్లుల దగ్గర దిగుమతి రెండు నుంచి మూడు రోజులు పడుతుందని తెలిపారు.దానికి జిల్లా కలెక్టర్ వి హనుమంత రావు డీఎస్ఓ కి ఫోన్ ద్వారా రైస్ మిల్లర్ల దగ్గర దిగుమతి గురించి అడిగి తెలుసుకున్నారు. దానికి డి.ఎస్.ఓ మిల్లర్ పూసల గోదాం తీసుకున్నారు.50 మంది అమాలీలు కూడా ఉన్నారు. రేపటి నుండి దిగుమతి త్వరగా జరుగుతుదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి,ఎమ్మార్వో హరికృష్ణ,ఏఈఓ శంకరయ్య,గిర్కంటి నిరంజన్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి,చిన్నం బాలరాజు,సంఘ సెక్రటరీ వై.రమేష్ రైతులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- బూరుగుపల్లి కృష్ణయాదవ్

నారాయణపేట, విశాలభారతి:
నారాయణపేట జిల్లా కేంద్రంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం ఆలోచిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అనుకూలంగా మాట్లాడుతూనే నామినేటెడ్ పోస్టులలో బీసీలకు స్థానం కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకంలో బీసీలకు చోటు కల్పించకుండా బీసీలను దగా చేశారని మండిపడ్డారు. అనంతరం బీసీ జాగృతి సేన నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులుగా ఎడ్ల కుర్మయ్య,నియోజకవర్గం అధ్యక్షులుగా బొడ్డు గణేష్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా గూని అశోక్ యాదవ్,నారాయణ పేట్ మండల అధ్యక్షులుగా నరేష్,మండల ప్రధాన కార్యదర్శిగా వడ్డె లక్ష్మన్న,దామరగిద్ద మండల అధ్యక్షులుగా బోయిని గజలప్ప,మద్దూరు మండల అధ్యక్షులుగా వెంకటప్పలను నియమిస్తూ నియామకపత్రం అందజేసిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య,నియోజకవర్గం అధ్యక్షులు మహేష్, శ్రీనివాస్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

తిరుమలగిరి, విశాలభారతి:
తిరుమలగిరి చౌరస్తాలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా యాదగిరి రావు రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరైనారు. ఆయన ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతరానికి ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, తనకు ఉన్న ఆస్తినంతా పేద ప్రజల కోసం అమ్మి నిరాడంబరమైన జీవితానికి గడిపిన గొప్ప మహానుభావుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం



మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, చిత్తలూరు సోమయ్య, వనం సోమయ్య, తిపిరాల సోమయ్య, నిర్మాలయాకయ్య, పానుగంటి శీను ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పివిజియస్ ఫిజిక్స్ అకాడమీ ఉచిత శిక్షణ ప్రారంభం

హైదరాబాద్, విశాలభారతి:
రాష్ట్రవ్యాప్తంగానిర్వహించబోయే సిపిజెట్ 2025 (కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ 2025) కోసం పివిజిఆర్ ఫిజిక్స్ అకాడమీ అర్హత కలిగిన విద్యార్థులకు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని అధికారికంగా తెలంగాణ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. బాల భాస్కర్ గ అకాడమీ బ్రోషర్ సమర్పణతో అకాడమీ డైరెక్టర్ ఎన్. పవన్ కుమార్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ కన్యమ్మ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో 2017 నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలుగుతున్నము అని పేర్కొన్నారు. సిపిజెట్ 2025 గాను ఈ నెల ది. 21 మే 2025 నుండి మీర్పేట్ లో క్లాసులు ప్రారంభం అవుతాయని తెలిపారు.



## నకిలీ విత్తనాలమ్మితే చర్యలు తప్పవు

- హుజూర్నగర్ సీఐ

గరిడేపల్లి, విశాలభారతి:
రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు నకిలీ విత్తనాల విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తామని హుజూర్నగర్ సీఐ చరమంద రాజు హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలపు సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యలుగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని, అలాంటి కంపెనీలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే, చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన తయారీదారులు రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదన్నారు. త్వరలో మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నామని, ప్రతి విత్తన కేంద్రాన్ని సరిచూడనున్నామని ఆయన తెలిపారు. ప్రతి వరి విత్తన రకం పై వ్యవసాయాధికారులతో సర్టిఫికేషన్ తప్పనిసరని, వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన స్టాక్ లు, లాట్ లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్ లు తదితర వాటిని పరిశీలించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో గరిడేపల్లి వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎస్సై చలికంటి నరేష్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
20.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## ఆదర్శ గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులుగా నల్లగొండ శంకర్



విశాలభారతి,భీమదేవరపల్లి :

ఆదర్శ గ్రామీణ వైద్యుల సంఘం బీమదేవరపల్లి మండల శాఖ నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నల్లగొండ శంకర్, ఉపాధ్యక్షులుగా బొల్లంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా పూలు చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా నాగిళ్ల చందు, కోశాధికారిగా రచ్చ సంపత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్ల గొండ శంకర్ మాట్లాడుతూ, గ్రామీణ ఆరోగ్య రంగానికి విశేషంగా సేవలు అందించే దిశగా పనిచేస్తామని, నూతన కమిటీ సభ్యుల సమన్వయంతో ముందుకు తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.

# GENERAL NEWS



## ఏక్తా యాత్రకు భీమదేవరపల్లి మండల హిందువుల సంసిద్ధత

- భీమదేవరపల్లి మండలం నుంచి విశేష మద్ధతు

విశాలభారతి,భీమదేవరపల్లి :

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు మే 22న కరీంనగర్‌లో జరగనున్న హిందూ ఏక్తా యాత్రకు భీమదేవరపల్లి మండలం నుండి భారీగా ప్రజలు తరలిరావాలని మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హిందువులంతా కుల, మత, పార్టీ భేదాలు మర్చిపోయి ఒకటిగా నిలవాల్సిన సమయం ఇదని యాత్ర ఇన్‌చార్జ్ వీరమల్ల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. యాత్ర ఏర్పాట్లలో పలువురు జిల్లా, మండల నేతలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు గండు సారయ్య, దుర్గా సింగ్, గుండెల్లి సదానందం, మండల నాయకులు దొంగల వేణు, బొజ్జపురి పృథ్వీరాజ్, అంకాల సదానందం, బైరి సదానందం, పోడేటి బిక్షపతి,కాలేరు వికాస్, ములుగు సంపత్, పాపారావు, మహిళా నాయకురాలు అంబీరు కవిత, లక్కిరెడ్డి మల్లారెడ్డి, సిద్ధమల్ల రమేష్, సంతోష్, రామారావు భద్రయ్య, అలుగు భాస్కర్, దొంగల రాణా ప్రతాప్, ముద్దసాని ఈరన్న, సింగం రాజేందర్, బైకని అఖిల్, సంజయ్, అరుణ్, చరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి.



సూర్యాపేట,విశాలభారతి:

నేటితరం రాజకీయాలకు సుందరయ్య జీవితం ఎంతో ఆదర్శమని, నీతి,నిజాయితీ, ఆదర్శ విలువలకు సుందరయ్య నిలువెత్తు రూపం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఎం వి ఎన్ భవన్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన 40వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం లోని కరుడుగట్టిన భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని తెలిపారు.దళితులు, వ్యవసాయ కూలీలు జరుగుతున్న దోపిడీ వ్యతిరేకంగా కూలీ పోరాటాలు నిర్వహించి వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించాడని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో సైమన్ కమిషన్, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో పాల్గొన్నాడని గుర్తు చేశారు. దొరలు భూస్వాములు జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయిధ రైతాంగ పోరాటానికి నేతృత్వం వహించి పేదలకు భూములు పంపిణీ చేయడంలో సుందరయ్య పాత్ర మరువలేనిదని అన్నారు. నీతి,నిజాయితీ కొరవడుతున్న నేటి రాజకీయ నాయకులు సుందరయ్య జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, ఉడుత రవీందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,చెరుకు యాకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, జే. నరసింహారావు, వీరబోయిన రవి,మేకనబోయిన శేఖర్, మద్దెల జ్యోతి,దనియాకుల శ్రీకాంత్, నాయకులు సాయికుమార్,పిండిగ నాగమణి,చిట్లెంకి యాదగిరి, వజ్జే శ్రీను,రణపంగ కృష్ణ,మేకనబోయిన సైదమ్మ, షేక్ జహంగీర్,అక్కినపల్లి వినయ్, కడెం లింగయ్య కామ్రేడ్ శ్రీనివాస్, కంచుగట్ల శ్రీనివాస్, నాగేందర్ రెడ్డి, కామ్రేడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

- తిరుపతి మోడల్ లో యాదాద్రిని తీర్చిదిద్దాలి.
- సామాన్యులకు బస చేసేందుకు సౌకర్యాలు కల్పించాలి.
- తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్



సూర్యాపేట,విశాలభారతి:

సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకొని శాంతిని నెలకొల్పాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట లోని లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి మాదిరిగా యాదాద్రిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భక్తుల సౌకర్య కోసం అన్ని హంగులతో నిర్మాణాలు చేపట్టేందుకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం దేవాలయానికి వచ్చేటువంటి భక్తులలో విఐపి లకు మాత్రమే బస చేసేందుకు రూముల సౌకర్యం ఉందని, సామాన్యులకు కూడా రూ. 500 కే రూమ్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్లాది రూపాయలు వెచ్చించి దేవాలయ నిర్మాణంతో పాటు వీలైనన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. యాదాద్రి దేవాలయం సమీపంలో భక్తులను మంత్రముగ్ధుల్ని చేసేలా పర్యాటక కేంద్రాన్ని తీర్చిదిద్దాలని దీనివల్ల ప్రభుత్వం కి ఆదాయం సమకూరుతుందని పంతంగి వీర స్వామి గౌడ్ సూచించారు



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బాల్కొండ,విశాలభారతి:

వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్,రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి సహకారంతో మంజూరైన ఆరు సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ చెక్కుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి,బాల్కొండ ఇంచార్జ్ సునీల్ కుమార్,సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్,జిల్లా కిషన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, నర్సారెడ్డి, గంగారెడ్డి, మోహన్, అలీముద్దీన్, నెహ్రూ, భోజన్న, ఆది, చిన్నయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

బాల్కొండ,విశాలభారతి

భీమ్‌గల్ పురపాలక కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగిందని భీమ్‌గల్ కమీషనర్ గోపు గంగాధర్ తెలిపారు.ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన హౌసింగ్ ఏఈతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ప్రభుత్వ మార్గదర్శలు గురించి కమిటీ సభ్యులకు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు వివరించాలని కమిటీ సభ్యులకు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. అనంతరం భీమ్‌గల్ పట్టణంలోని 1వ వార్డు అలాగే వివిధ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు ముగ్గు పోయడం, భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో నిఖిల్,హౌసింగ్ ఇంజనీర్ మున్సిపల్ మేనేజర్ నరేందర్,భీమ్‌గల్ పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య, మండల అధ్యక్షుడు బోదిరే స్వామి,కాంగ్రెస్ 1వ వార్డ్ ఇంచార్జ వాక మహేష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాగేంద్ర, తోట సతీష్,భూషణ్, సురేష్,శ్యామ్,మహేష్ తదితరలు పాల్గొన్నారు.



## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శతఘటాభిషేకం

సూర్యాపేట,విశాలభారతి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 2 వ రోజు సోమవారం వేద పండితులు ఫణి కుమారాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా శతఘటా భిషేకం నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి ప్రత్యేకము గా పంచామృత అభిషేకం తో పాటు హోమం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా 3 వ రోజు మంగళవారం లక్ష మల్లె పుష్పార్చన ఈనెల 21 బుధవారం 4 వ రోజు లక్ష నాగవల్లి దళార్చన (తమలపాకులతో) ఈనెల 22 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, అర్చకులు దరూరి రామానుజ చార్యులు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు భక్తులు వెంపటి సురేష్ పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తొనుకునూరి వెంకటేశ్వర్లు, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, కొత్త రజిని, గుండా భవాని, నోముల విమల, తదితరులు పాల్గొన్నారు.



## అదనపు తరగతి గదికి శంకుస్థాపన

చౌటుప్పల్, విశాలభారతి:

మున్సిపాలిటీ పరిధిలో 10 వ వార్డులో ప్రైమరీ స్కూల్ ఐదో తరగతి గది శంకుస్థాపన కార్యక్రమం చౌటుప్పల్ మున్సిపల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ చేతుల మీదుగా చేయడం శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ స్థానిక కౌన్సిలర్ బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్,ఎంఈఓ గురువారావు,ప్రైమరీ స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ హర్షవర్ధన్,ఏఈ నితీష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,రామాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గౌడ్,సాధికార చైర్మన్ కరీం,మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస రెడ్డి,కొయ్యడు సైదులు గౌడ్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,చింతల సాయిల్,ఎంపీ కయ్యం,ఆవుల యేసు,ఎండి ఎజాస్ చాంద్ పాషా,బత్తుల విప్లవ కుమార్,దేపా రాజు,మలిగ మల్లేష్ మహేష్,బండమీది వెంకటేష్, చింతకింది గణేష్,ముత్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మలిదశ ఉద్యమకారుల పాదయాత్ర

తిరుమలగిరి, విశాలభారతి:




మే 15న కరివిరాల కొత్తగూడెం లో ప్రారంభమైన మలిదశ ఉద్యమకారుల పాదయాత్ర నేడు తిరుమలగిరి,అనంతారం, అడ్డగూడూరు వరకు సాగింది. అందులో భాగంగా అనంతారం లో కొద్దిసేపు ఆగి ఉద్యమకారుల పోరాట ఉద్యమ చరిత్ర ను వివరించారు.ఈ పాదయాత్ర జూన్ రెండున గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద ముగియనుంది.ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాప అధ్యక్షులు సామ అంజిరెడ్డి, ఎండి రహమాన్ అలీ , కొత్తగట్టు యాకయ్య , ఎస్ కే చాంద్ పాషా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ హస్తకళలు అద్భుతం

- బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గానేత్ విన్ ఓవెన్

చౌటుప్పల్, విశాలభారతి:

భారతీయ హస్తకళలు అద్భుతమైన వని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గానేత్ విన్ ఓవెన్ ప్రశంసించారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని టెక్స్ టైల్ పార్కులోని మిమీ క్రాఫ్ట్స్ హస్తకళల కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. అక్కడ గిరిజన కళతో తయారుచేసిన అలంకరణ వస్తువులను పరిశీలించారు. ప్రాచీనమైన బాతిక్ పద్ధతిలో వస్త్రాలకు మైనాన్ని పూసి వివిధ రకాల ఆకృతులతో రంగులు అది ఫ్యాషన్ వస్త్రాలు తయారుచేసి పద్ధతిని తిలకించారు. భారతీయులు పూర్వకాలం నాటి పద్ధతిలో పత్తితో నేసిన నూలుపై టై అండ్ డై, స్క్రీన్, బ్లాక్ ప్రింటింగ్ చేసి చీరలు, డ్రెస్ మెటీరియల్ తయారు చేస్తున్న హస్త కళాకారుల పనితనాన్ని పరిశీలించారు. తాను స్వయంగా బ్లాక్ ను చేత పట్టుకొని రంగులో ముంచి వస్త్రంపై ప్రింటింగ్ చేసి భారతీయ హస్తకళలపై తన అభిమానాన్ని చాటుకున్నారు. హస్త కళాకారులను,ప్రాచీన హస్తకళలకు గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్న కృష్ణమూర్తి, పుష్పలత లను ఆయన అభినందించారు. భారతీయ హస్తకళల గురించి తనకు పరిచయం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకుడు, ఫ్యాషన్ డిజైనర్ కే.కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతీయ హస్తకళలు ఎంతో ప్రాచీనమైనవని, విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందాయని తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
20.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## సబ్సిడీపై జీలుగు విత్తనాల పంపిణీ

**బాల్కొండ,విశాలభారతి:**

భీమ్‌గల్ మండలం ముచ్కూర్ సొసైటీ దగ్గర సొసైటీ అధ్యక్షుడు బంగ్లా దేవేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇస్తున్న 50% సబ్సిడీ జీలుగు (పచ్చి రొట్ట)విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగ సొసైటీ అధ్యక్షుడు బంగ్లా దేవేందర్ మాట్లాడుతూ...రైతులు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయడం కోసం 50% సబ్సిడీపై జీలుగు విత్తనాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీలుగు 30 కిలోల బస్తా పూర్తి ధర రూ.4,275 ఉండగా 50% సబ్సిడీపై రూ. 2,137 చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు బూరెడ్డి గంగారెడ్డి,ఏఈఓ అరవింద్,కాంగ్రెస్ నాయకులు కొరడి రాజు,బురెడ్డి సంతోషం,కొరడి లింబాద్రి,సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# తెల్లాపూర్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- రూ. 60 లక్షల భారీ విరాళం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి**

పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దేవాలయాల నిర్మాణాల అంశంలో తన దైవభక్తిని చాటుకుంటూనే ఉన్నారు. తాజాగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి 60 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మించాలని కోరుతూ స్థానిక విశ్వబ్రాహ్మణులు విజ్ఞప్తి చేయడంతో.. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వంతో చర్చించి తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలువైన స్థలాన్ని గుడి నిర్మాణానికి కేటాయించడంలో కీలకపాత్ర పోషించారు. అనంతరం దేవాలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా 60 లక్షల రూపాయలు సొంత నిధులు అందించడంతో పాటు.. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, శ్రీధర్ చారి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఇంద్రా రెడ్డి, శ్రీశైలం చారి, గోపాల్ చారి, ప్రకాష్ చారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అన్యాయం అధికారుల మౌనమే మద్దతా?

- రైతులను బెదిరిస్తున్న మట్టి మాఫియా
- శుభం కంపెనీపై గ్రామస్థుల ఆగ్రహం
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు





**విశాలభారతి,భీమదేవరపల్లి:**

మండలంలోని వంగర గ్రామంలో రైతుల భూములకు సంబంధించి మరోసారి వివాదం తెరపైకి వచ్చింది. గతంలో ఫుడ్ కార్పొరేషన్ పేరుతో సుమారు 200 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించిన సంగతి తెలిసిందే. అందులో దాదాపు 25 ఎకరాల భూమిని కొందరు సామాన్య రైతులకు ఎలాంటి పరిహారమూ లేకుండా, డబ్బులు కూడా కట్టించకుండా బలవంతంగా తీసుకున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఆ రైతులకు న్యాయం జరగకపోవడమే కాకుండా, ప్రస్తుతం గట్లనర్సింగపూర్ గ్రామంలో శుభం కంపెనీ మట్టి తవ్వకాలు జరుపుతోంది. టిప్పర్ల రాకపోకలతో పంటలకు నష్టం కలుగుతుందని, రాత్రి సమయంలో శబ్దాల వల్ల ప్రజలు నిద్రలేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

"నా పొలం రోడ్డుగా మారుతోంది. పంట నాశనం అవుతోంది. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మాకు అండా దండా ఉంది, మాతో పెట్టుకోకు అంటూ కంపెనీ వారు మమ్మల్ని బెదిరిస్తున్నారు" అని రైతు జనగాం రాజయ్య వాపోతున్నారు. మట్టి మాఫియాతో చేతులు కలిపిన అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# కారు డ్రైవింగ్ నేర్చుకుంటూ.. ఇద్దరు పిల్లలను ఢీ కొట్టిన మహిళ

- బాలుడు మృతి, బాలికకు తీవ్ర గాయాలు
- అమీన్ పూర్ లో విషాదం నింపిన ఘటన
- వివరాలు వెల్లడించిన అమీన్ పూర్ సీఐ నరేష్



**పటాన్ చెరు,విశాలభారతి**

గ్రౌండ్ లో డ్రైవింగ్ నేర్చుకుంటున్న తరుణంలో కారు అదుపు తప్పి ఇద్దరు పిల్లలకు ఢీ కొట్టిన ఘటనలో బాలుడు మృతి చెందాడు, బాలికకు గాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం nఅమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్రెగూడెం శివారులో జరిగింది. అమీన్ పూర్ సీఐ నరేష్ వివరాలను వెల్లడించారు..డ్రైవింగ్ నేర్చుకునేందుకు మహేశ్వరి అనే మహిళ తన భర్తతో కలిసి గ్రౌండ్ కి వచ్చిందని, ఆమె వద్ద లెర్నింగ్ లైసెన్స్ ఉన్నట్టు ఆయన తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నర్రెగూడెం నివాసి శేఖర్ ప్రైవేట్ ఉద్యోగి. శేఖర్ కూతురు ఏకవాణి (14), కుమారుడు మణిధర్ వర్మ(10), ఆదివారం సాయంత్రం నర్రెగూడెం గ్రౌండ్ లో ఆడుకుంటున్నారు. అదే సమయంలో నవ్య కాలనీలో నివాసం ఉంటున్న మహేశ్వరి ఆమె భర్త రవి తో కలిసి తమ కారులో డ్రైవింగ్నేర్చుకోవడానికి గ్రౌండ్ కు చేరుకుంది. గ్రౌండ్ లో కారు నేర్చుకుంటున్న తరుణంలో పిల్లలపైకి కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో గ్రౌండ్ లోఆడుకుంటున్న ఏకవాణి, మణిధర్ వర్మలు తీవ్రంగా గాయపడగా స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మణిధర్ వర్మ మరణించాడని వైద్యులు ధృవీకరించారు. మణిధర్ సోదరికి తీవ్ర గాయలు అయ్యాయి. మణిధర్ సోదరి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె పరిస్థితి ఇప్పుడు నిలకడగా ఉన్నట్లు తెలిపారు. మృతుడి తండ్రి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ పేర్కొన్నారు.



# ప్రజల్లోకి ఎర్రజెండా సమస్యలపై కమ్యూనిస్టుల నిరంతర పోరాటం

- ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే
- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్

**విశాలభారతి,వేలేరు:**

పీచర గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అదరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీనే అంకితభావంతో పోరాడుతోందన్నారు. గ్రామాల్లో పార్టీ శాఖలు ఏర్పాటు చేసి, ఈ నెల 26, 27వ తేదీల్లో హాసన్‌పర్తిలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గడ్డమీద శంకరయ్యను మండల కన్వీనర్‌గా తిరిగి నియమించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గడ్డమీద శంకరయ్యను మళ్లీ మండల కన్వీనర్‌గా నియమించారు. అలాగే, సీనియర్ నాయకులు మేకల శంకర్, జుర్రు సంపత్, గంగారపు మైసయ్య, దార రాజు, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- బిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్

**విశాలభారతి,ఓయూ:**

పెండింగులో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో బి ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో రూ.8200 పెండింగ్‌లో ఉన్నాయని,రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్కాలర్ షిప్ విడుదల చేయడంలో విఫల మైందని, దీంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొంటోందని, మరోవైపు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం దుర్మార్గమన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించక పోవడం సిగ్గు చేటన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని అన్నారు. అలాగే ఫీజు నియంత్రణ కమిటీని నియమించాలని BRSV రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ డిమాండ్ చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దినెక్కిన తర్వాత విద్యాశాఖను పూర్తిగా గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో విద్యా సంవత్సరం మొదలవుతున్న వేళ విద్యాశాఖ పూర్తిగా నిర్వీర్యం చేసినట్లు తెలిపారు.తెలంగాణలో విద్యార్థులు వారి సమస్యలు చెప్పుకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రి కూడా లేడని, తెలంగాణలో ఉన్న డిగ్రీ & పీజీ &ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులకు మొత్తం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని, ఫీజు రియంబర్స్మెంట్ రాక ప్రైవేట్ కాలేజీలో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వలన ఎంతో మంది పేద విద్యార్థులు డ్రపౌట్స్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడ్డదన్నాయి. ప్రైవేట్ స్కూల్స్ & కాలేజీలు వారికి ఇష్టం వచ్చినట్లు ఫీజు పెంచుతుంది దీనిపై వెంటనే ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని, స్కూల్ కాలేజీల్లో పడిపోతున్న విద్యా ప్రమాణాలను పెంచాలి, డ్రపౌట్స్ లను నియంత్రించాలి,ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ప్రశాంత్ డిమాండ్ చేశారు. పిజు ఈ బకాయిలను జూన్ మొదటి వారం లోపు విడుదల చేయకుంటే వెయ్యిల మంది విద్యార్థులతో మీ సచివాలయాన్నీ ముట్టడిస్తాం అంటు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో BRSV ఓయూ నాయకులు ఏల్పుకొండ రామకృష్ణ, సంతోష్, మహేష్ , నిఖిల్,గౌతమ్, సతీష్, హుషేన్, దామోదర్, హరీష్, పాషా, శ్రవణ్, వేణు, మహేష్, అనిల్, రాజేష్, వెంకటేష్, రాహుల్, నర్సింహా, రాము, కార్తీక్ పాల్గొన్నారు.



# వేసవి శిక్షణ శిబిరం విజయవంతం

- సర్టిఫికేట్లు, బహుమతులు అందజేసిన 'కాట' దంపతులు

**పటాన్ చెరు,విశాలభారతి**

తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఎంఐజీ కమ్యూనిటీ హాల్‌లో మాజీ కౌన్సిలర్ పావని రవీందర్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి మహిళ చైతన్య సంఘం సహకారంతో ఒక నెల పాటు మహిళలు, పిల్లల కోసం వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మెహందీ, మగ్గం వర్క్, స్పోకెన్ ఇంగ్లీష్, ఎంఎస్ ఆఫీస్, జుంబా డాన్స్, యోగా వంటి అనేక ప్రయోజనకరమైన కోర్సులలో శిక్షణ అందించారు. అదే విధంగా పిల్లల కోసం క్లాసికల్ మరియు వెస్టర్న్ డాన్స్, సంగీతం, డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్, యోగా, ధ్యానం, నగల తయారీ, మట్టి పనులు, వినాయక విగ్రహాల తయారీ వంటి రంగాల్లో శిక్షణ ఇచ్చారు. ఇందులో ఒక ప్రత్యేక ఆకర్షణగా లుమ ఫ్యాషన్ షో కూడా నిర్వహించబడింది. నెల రోజుల పాటు కొనసాగిన ఈ శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శిక్షణార్థులకు అభినందించారు. కార్యక్రమంలో బీరంగూడ గుట్ట ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ రావు, ఎల్.రవీందర్, శివానందం, హబీబ్ జానీ, తదితరులు పాల్గొన్నారు.



# స్నేహబంధానికి ఊపిరి పెట్టిన సమ్మేళనం

- శ్రీ కృష్ణదేవరాయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ శ్రీ కృష్ణదేవరాయ హైస్కూల్ 1997-1998 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఐక్యమత్యంతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 27 సంవత్సరాల తర్వాత మళ్లీ ఒకే చోట కలుసుకున్న విద్యార్థులు తమ విద్యా దశలోని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు పరస్పరంగా తమ కుటుంబం, జీవన విధానం, కష్టసుఖాలు తెలియజేసుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలపరిచారు. ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. భవిష్యత్తులో ఆరోగ్యంపై మెలకువగా ఉండాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు. అనంతరం కలిసి సహపంక్తి భోజనం చేశారు. మరణించిన గురువులకూ, తోటి మిత్రులకూ నివాళులు అర్పించి, ఆపరేషన్ భారత్ సింధూర్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ల స్మరణలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గూడ విశ్వవసు కోటేశ్వరరావు, గూడ వీరభద్రం, రేణుక రెడ్డి, అజ్గర్ అలీ, నీలం సంపత్, కాలేరు రాజన్న, రాజయ్య గౌడ్, బగ్గని మాధవి మధు, అరకాల విక్రమ్ కుమార్ సహా మొత్తం 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ గృహాలకుభూమి పూజ

**ఆర్మూర్, విశాలభారతి:**

నందిపేట్ మండలంలో ని మాయాపూర్, కంఠం, ఉమ్మెడ,బజార్ కొత్తూర్, సిహెచ్ కొండూరు గ్రామాలలో సోమవారం స్థానిక నాయకులు లబ్ధిదారుల తో కలిసి ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్,పెంట ఇంద్రుడు,దూడ వెంకటేష్, దేవిదాస్ గౌడ్,మోర్తాడ్ ముత్యం,భోజెందర్, పోశెట్టీ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఫ్యాన్స్ మైండ్ బ్లాక్ అయ్యే న్యూస్..?



మెగాస్టార్ చిరంజీవి వశిష్ట కాంబినేషన్ లో వస్తున్న సినిమా విశ్వంభర ఈ సినిమాను యువి క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుంది. ఆషిక రంగనాథ్, ఈషా చావ్లా లాంటి హీరోయిన్స్ కూడా సినిమాలో ఇంపార్టెంట్ రోల్స్ ప్లే చేస్తున్నారని తెలుస్తుంది. ఐతే ఈ సినిమా రిలీజ్ విషయంలో మెగా ఫ్యాన్స్ ఎంత ఆసక్తిగా ఉన్నారో సినిమా అంతకంత లేట్ అవుతూ వస్తుంది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమా అసలైతే ఈ సంక్రాంతికి రిలీజ్ అవ్వాల్సింది కానీ చరణ్ సినిమా కోసం అది వాయిదా వేశారు. సినిమా పూర్తైందని ఓ పక్క మేకర్స్ అంటూనే వి.ఎఫ్.ఎక్స్ వర్క్ పని ఇంకా ఉందని అంటున్నారు. విశ్వంభర సినిమాలో గ్రాఫిక్స్ కి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారు. అందుకే సినిమా వి.ఎఫ్.ఎక్స్ విషయంలో ఎక్కడ రాజీ పడట్లేదని తెలుస్తుంది. హాలీవుడ్ టీం తో విశ్వంభర గ్రాఫిక్స్ వర్క్ చేయిస్తున్నారని తెలుస్తుంది. ఈ సినిమాకు అవే చాలా కీలకమని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా వి.ఎఫ్.ఎక్స్ లేట్ అయితే సినిమా ఈ ఇయర్ రిలీజ్ కష్టమే అని అంటున్నారు. అంతేకాదు మెగా స్టార్ 156వ సినిమాగా రాబోతున్న విశ్వంభర సినిమా కన్నా 157వ సినిమాగా చేస్తున్న అనిల్ రావిపూడి డైరెక్షన్ లో సినిమా ముందు రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందట. విశ్వంభర సినిమా విషయంలో డైరెక్టర్ వశిష్టకు మెగా బాస్ ఫ్రీ హ్యాండ్ ఇచ్చినట్టు టాక్. సినిమాను అతను ఎలా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాడో అప్పటిదాకా తన సపోర్ట్ ఇచ్చేలా చూస్తున్నార్ట. అందుకే వశిష్ట కూడా విశ్వంభర మీద ఫుల్ ఎఫర్ట్ పెట్టేస్తున్నాడని తెలుస్తుంది. సో విశ్వంభర సినిమా సంక్రాంతి మిస్సైంది సమ్మర్ ని మిస్ చేస్తుంది అని లెక్కలేసుకుంటున్న మెగా ఫ్యాన్స్ కి ఈ ఇయర్ సినిమా రిలీజ్ కష్టమే అన్న ఆలోచన మేకర్స్ లో ఉన్నట్టు తెలుస్తుంది. ఇది కచ్చితంగా మెగా ఫ్యాన్స్ మైండ్ బ్లాక్ అయ్యేలా చేసే విషయమే అని చెప్పొచ్చు. ఒకవేళ విశ్వంభర లేట్ అయినా కూడా అనిల్ రావిపూడి సినిమా మాత్రం అనుకున్నట్టుగా 2026 సంక్రాంతికి రిలీజ్ ప్లాన్ ఉందని తెలుస్తుంది. మరి చిరు సినిమాల రిలీజ్ విషయంలో క్లారిటీ ఎప్పుడు వస్తుందో చూడాలి. విశ్వంభర, అనిల్ రావిపూడి సినిమా ఈ రెండి మీద మెగాస్టార్ మాత్రం సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడని తెలుస్తుంది. ఇలానే వి.ఎఫ్.ఎక్స్ వర్క్ పెండింగ్ వల్ల మరో స్టార్ సినిమా కూడా రిలీజ్ ఎప్పుడన్న సందిగ్ధ పరిస్థితిలో ఉంది. రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమాకు కూడా వి.ఎఫ్.ఎక్స్ వర్క్ వల్లే సినిమా రిలీజ్ లేట్ అవుతుందని టాక్. మారుతి కూడా వి.ఎఫ్.ఎక్స్ వర్క్ విషయంలో క్లారిటీ మిస్ అవుతున్నాడని చెప్పకుంటున్నారు.

## పాన్ ఇండియాలో భాగ్య శ్రీ



ఈ మధ్య కాలంలో లక్కీ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు? అంటే అది భాగ్య శ్రీ బోర్సే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడికి ఇంతవరకూ ఒక్క హిట్ సినిమా లేదు. చేసిన తొలి చిత్రం `మిస్టర్ బచ్చన్` ఫ్లాప్. ఆ సినిమా సెట్స్ లో ఉండగానే విజయ్ దేవరకొండ సరసన ఛాన్స్ అందుకుంది. అదే `కింగ్ డమ్`. గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై పాన్ ఇండియాలో భారీ అంచనాలున్నాయి.సినిమా హిట్ అయితే భాగ్య శ్రీ రాత్రికి రాత్రే స్టార్ అయిపోతుంది. రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. హిట్ కే అవకాశాలు ఉన్నాయి. గౌతమ్ గత రెండుచిత్రాలు కూడా మంచి విజ యాలు అందుకున్నవే. ఈ నేపథ్యంలో `కింగ్ డమ్` హిట్ అంటూ టీమ్ అంతా కాన్ఫిడెంట్ గా ఉన్నా రు. ఇలాంటి సినిమాలో భాగ్య శ్రీ భాగమవ్వడంతో అప్పడే హాట్ టాపిక్ గా మారిపోయింది. తాజా న్యూస్ వింటే? దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అవ్వడం ఖాయం. ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసనే ఛాన్స్ అందుకుంది అన్న ప్రచారం తారెత్తిపోతుంది. ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ ఓ చిత్రాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్సేని తీసుకుంటున్నట్లు సమా చారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ కొంత మంది భామల పేర్లు పరిశీలించారుట. వారిపై లుక్ టెస్ట్ కూడా నిర్వహించారుట. వాటిలో భాగ్య శ్రీ తాను రాసుకున్న పాత్రకు పర్ఫెక్ట్ గా సూటవు తుందిట. ఈ నేపథ్యంలో ప్రశాంత్ సన్నిహితుల నుంచి ఆమె ఎంపిక దాదాపు ఖాయమనే మాట బలంగా వినిపిస్తుంది. చేతిలో ఎలాగూ కింగ్ డమ్ సినిమా ఉంది. హిట్ అయితే ప్రశాంత్ ప్రాజెక్ట్ కు అది కలిసొచ్చే అంశమే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.